vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488


విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 54 మంగళవారం , మార్చి 24, 2026 , పేజీలు -08 వెల : 2 /-



## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం

### - ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్ మార్చి 23 :** మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్టు తన ట్రూత్ మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శానమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి 23 :** ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ. 15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ. 24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు మిగతా2లో...



## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ మార్చి 23** పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను

మిగతా2లో...

## తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్

### - 27 స్థానాల్లో బీజేపీ పోటీ




## సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

**అభినందనలు తెలుపుతు ఎక్స్‌లో పవన్ పోస్ట్**




## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

- అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు
- హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,23 :** బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అస త్యాలు చెప్పారని మిగతా2లో...

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

- ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి 23 :** విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుం బాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి

మిగతా2లో...



## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

### - క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,మార్చి 23 :** క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టార్గెట్ అని చెప్పుకొచ్చారు. మిగతా2లో...

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,మార్చి 23 :** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ. 15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపో వడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు.

ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్వీస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి.

సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే దిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని కొందరు అడ్వాంటేజ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలన్నారు.సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని అన్నారు. గత దశాబ్ధం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రియార్టీ ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురును స్టోరేజీని పెంచామన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉందని ప్రధాని వెల్లడించారు. దీంట్లో ఎంబీబీఎస్ చదువుతున్న 700 మంది విద్యార్థులు ఉన్నారు. పశ్చిమాసియా ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్ప కాలిక, మధ్యశ్రేణి, దీర్ఘకాలిక వ్యూహాలను అను సరిస్తున్నట్లు చెప్పారు.యుద్ధం జరుగుతున్న పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం పట్ల భారత పార్లమెంట్ ఒకే స్వరాన్ని వినిపించాలన్నారు. ఆ సంక్షోభం మొదలై మూడు వారాలు దాటిందని, ప్రతి ఒక్కరికీ అది ప్రభావం చూపుతోందని, యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు కీలకమైన వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు ఆయన చెప్పారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం రిజర్వ్‌లు ఉన్నాయని, ఇథనాల్ బ్లెండింగ్ వల్ల .. గతంతో పోలిస్తే భారత్ సుమారు 4.5 కోట్ల బ్యారళ్ల ఇంధనాన్ని తక్కువ దిగుమతి చేసుకుంటోందని ప్రధాని తెలిపారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ..

రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌ల లో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బ్జడెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన స్జబెక్టుపై కాదని చెప్పారు. తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷-గ్గ÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷-లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు.

## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ - అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి.దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.

# సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

**అమరావతి,మార్చి 23 :**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రధాని మోడీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ అధిపతిగా నిరవధికంగా 8,931 రోజుల సేవ పూర్తి చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోడీ రాజకీయ ప్రయాణం, భారత ప్రధానిగా కొనసాగుతూ దేశానికి విశేష సేవలు అందించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పదవిలో గడిపిన కాలం మాత్రమే కాకుండా, అచంచల సంకల్పం, అలసటలేని కృషి, దేశ సేవకు అంకితమైన జీవితం మోడీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని ఆయన అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. 'గ్రాస్ రూట్ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి దేశాన్ని నడిపిస్తూ 'నేషన్ ఫస్ట్' సిద్దాంతంతో పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చారు' అని పవన్ కల్యాణ్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, త్యాగం, అపార కృషితో కొనసాగుతున్న నాయకత్వం దేశ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. మౌలిక వసతులు, పేదల సాధికారత, డిజిటల్ మార్పులు వంటి రంగాల్లో ప్రధాని మోడీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచడంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు పవన్ కల్యాణ్? ఈ మైలురాయి నిజమైన నాయకత్వం స్థిరత్వం, నిబద్ధత, స్వార్ధరహిత సేవపై ఆధారపడుతుందని గుర్తుచేస్తుందని అన్నారు. ఇక, ప్రధాని మోడీకి మరింత ఆరోగ్యం, శక్తి కలగాలని, దేశసేవలో ఇంకా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు..

# తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్


**చెన్నై,మార్చి 23 :**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమవారం పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాల యంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభాగం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు. సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయించారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు



**హైదరాబాద్,మార్చి 23 :** ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్‌ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం.

## ఎల్లంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు





వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎల్లంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రవి ఆదేశాల మేరకు డాక్టర్ పవన్ కుమార్ గర్భిణీలకు వైద్య పరీక్షలు చేసి, రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహార నియమాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్వైజర్ లక్ష్మికుమారి, ఏఎన్ఎంలు మోహినమ్మ, హుస్సేన్ బీ, ల్యాబ్ టెక్నీషియన్ అనిత మరియు , గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకంటి సుశీలను పరామర్శించిన మాజీ మంత్రి,సత్యవతి రాథోడ్




వార్త ప్రతిక :-చిన్నగూడూర్ :మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ నాయకులు బొమ్మకంటి వెంకట్ గౌడ్ తల్లి బొమ్మకంటి సుశీల ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కి గురై ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా, నేడు వారి గ్రామానికి చేరుకొని బొమ్మకంటి సుశీల ని వారి నివాసంలో పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ బొమ్మకంటి సుశీల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు
కార్యక్రమంలో పాల్గొన్న బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, మన్నెగూడెం గ్రామ సర్పంచ్ మెట్టు సైదులు ఉపసర్పంచ్ నక్క రవి,సీనియర్ నాయకులుబంటు వెంకన్న గౌడ్, బొమ్మకంటి నాగమల్లేష్,కురవి మండల బిఆర్ఎస్ నాయకులు ,ఐలి నరహరి గౌడ్,బోడా శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, బాదే నాగయ్య, అల్లూరి కిషోర్ వర్మ, డోర్నకల్ బిఆర్ఎస్ నాయకులు మన్యు ప్యాట్నీ,వార్డ్ మెంబర్స్ కుర్రె సోమ్మన్న,మెట్టు కలమ్మ,బానోత్ రవి, మాజీ కో ఆప్షన్ బొమ్మకంటి ఉపేందర్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ రాసమల్ల వెంకన్న,మాజీ వార్డ్ మెంబర్స్ బొమ్మకంటి అనసూయ, బొమ్మకంటి రామచంద్రయ్య, బొమ్మకంటి వెంకన్న,బొమ్మకంటి యాదగిరి, రాసమల్ల పెద్ద వెంకన్న రాసమల్ల కృష్ణ, రాసమల్ల వీరన్న తేజావత్ రామచంద్రు, చిరంజీవి, తరుణ్, బొమ్మకంటి శ్రీకాంత్, కుర్రే సతీష్ యాదవ్ ,కుర్రె విజయ్ యాదవ్ బొమ్మకంటి రాజు, మంగ మహేష్,ఊరుగుండ్ల.తరుణ్,బొమ్మకంటి శ్రీను,బొడ్డుపల్లి శ్రీను, శరత్, తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**– సిపిఐ జిల్లా సమితి సభ్యులు**
**– ఎం.డి అబ్దుల్ రషీద్**




వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాల్ కేద్రం లోని గెస్ట్ హౌస్ ఆవరణలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.డి అబ్దుల్ రషీద్ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం తన యవ్వనాన్ని అర్పించిన మహనీయుడు అని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ, ప్రజలలో జాతీయ చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన ఆలోచనలు, త్యాగం, ధైర్యం ఈ రోజుల్లో కూడా ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు.ప్రస్తుతం దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు పెరుగుతున్న ఈ సమయంలో భగత్ సింగ్ ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, న్యాయం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. యువత భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గెస్ట్ హౌస్ ఆవరణలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆశయాలపై చర్చ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మహమూద్, సోహెల్, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి

**– బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన**
**– సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**



వార్త ప్రతిక :-మరిపెడ :సామ్రాజ్యవాదం మతోన్మాదం పై పోరాటమే భగత్ సింగ్ కూ నిజమైన నివాళి అని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మధుసూదన పాల్గొని.మాట్లాడుతూ భగత్ సింగ్ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం, వలస పాలనను ఎదిరించి దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపై నిలిపి వీరోచితంగా పోరాడి బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి, దేశాన్ని విముక్తి చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు భగత్ సింగ్.అని అన్నారు.ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం మూర్ధాబాద్ అని తను ఇచ్చిన నినాదం కోట్లాది మందికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపింది. చావును సైతం దిక్కరించిన, అతని ధైర్య సాహసాలు త్యాగం, దేశభక్తి, దృఢ సంకల్పం నేటికీ కూడా భారత ప్రజల మనసుల్లో శిరస్మనీయంగా వెలుగొందుతూ, భగత్సింగ్ అనేక పోరాటాలకు నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాడని అన్నారు.భగత్ సింగ్ తాము సాగించే పోరాటం కేవలం, బ్రిటిష్ సామ్రాజ్య వాదానికే కాక, మొత్తం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం అని చెప్పాడు.నేడు ప్రపంచం మీద, అమెరికా సామ్రాజ్యవాదం అత్యంత దుర్మార్గంగా,ఏకపక్షంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శి స్తుంది. ఆక్రమణలు, దురాక్రమణలకు పాల్పడుతున్నది. ప్రపంచ దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తుంది. ప్రజలు, పసిపిల్లలను సహితం నిర్ధాక్షిణ్యంగా హతమారుస్తుంది. ప్రపంచ శాంతికి విఘాతం కల్పిస్తుంది. బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం, తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ, ప్రపంచ ఆదిపత్యం కోసం యుద్ధాలు, విధ్వంసాలకు దిగుతున్న సందర్భంలో, నాడు సామ్రాజ్యాధిపత్యం పై పోరాడి వీర మరణం పొందిన, దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు సోషలిస్టు విప్లవకారుడు అయిన భగత్ సింగ్ ను దేశంలో స్మరించుకుంటున్నాం అని అన్నారు .సామ్రాజ్యవాదాన్ని ప్రఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరం. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ వలసవాదం పై పోరాడిన చరిత్ర మనది. అలాంటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటస్ఫూర్తిని దేశం మరింత కొనసాగించాల్సిన అవసరం ఇది. అందుకనే భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట మార్గం కావాలి ఇప్పుడని అన్నారు.బరితెగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం, ప్రపంచ పోలీసు లాగా వ్యవహరిస్తూ, ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న, దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ, విధ్వంసాలు సృష్టిస్తుంది. దేశాలను ఆక్రమించడమే కాదు, దేశాధ్యక్షులను సైతం ఎత్తుకెళ్లి బంధించడం,లేదా చంపడమే చేస్తుంది. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుంది. ఆయా దేశాల అంతరంగిక వ్యవహారాల్లో అక్రమంగా చొరబడి సంపదల కొల్లగొడుతుంది. మానవ హణనానికి పాల్పడుతుంది. సామ్రాజ్యవాదం అనేది ఎప్పుడు ప్రపంచ వినాశనాన్ని కోరుకుంటుందని అన్నారు. సామ్రాజ వాదానికి వ్యాపార మార్కెట్లు కావాలి, తప్ప ప్రపంచ ప్రజల ప్రయోజనాలు దానికి పట్టవు.సామ్రాజ్యవాదం అనేది దోపిడీ కుతంత్రాలతో నిండిన భారీ కుట్ర తప్ప, మరొకటి కాదని చెప్పాడు. ఒక మనిషిని, మరొక మనిషి, ఒక దేశాన్ని మరొక దేశం దోచుకునేదే సామ్రాజ్యవాదం. తమ కోర్టులు, చట్టాల ద్వారా అధర్మంగా, హత్యలకు పాల్పడడమే కాదు, సాధారణ ప్రజల పై అత్యాకాండలకు, వినాశనాలకు, యుద్ధాలు వంటి భయంకరమైన నేరాలకు పాల్పడుతుంది అన్నాడు.సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పుడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి, ఒక జాతిని, మరొక జాతి దోపిడి చేయని, వర్గ రహిత సమాజం తమ లక్ష్యం అని ప్రకటించారు. సామ్రాజ్యవాదం, దాని ప్రపంచ ఆదిపత్యం ఏ రూపంలో ఉన్నా, దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడని అన్నారు.సామ్రాజ్యవాదం అనేది ప్రపంచానికి ఎన్నటికైనా అత్యంత ప్రమాదకారిగా మారనుందని భగత్ సింగ్ అప్పుడే ఊహించాడు. నేడు సరిగ్గా అదే జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ పోలీసు లాగా వ్యహరిస్తుంది. అమెరికా ఆంక్షలు ధిక్కరించి, అమెరికా ఆధిపత్యానికి లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న, దేశాలన్నింటిని లక్ష్యంగా చేసుకొని ఆక్రమించుకుంటానని శపథం చేస్తుందని అన్నారు.అమెరిక మన దేశంపై కూడా అనేక ఆంక్షలు విధిస్తూ, ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది . దేశంపై సుంకాల పేర, వాణిజ్య యుద్ధం సాగిస్తుంది. దేశ ప్రయోజనాలకు తీవ్రంగా నష్టం చేస్తున్న , అమెరికా దుశ్చర్యలపై మోడీ మౌనం వహిస్తున్నాడు. అమెరికా సామ్రాజ్యవాదులతో మిలాఖత్ అయ్యి, దేశ సార్వ బౌమత్వాన్ని అమెరికా కాళ్ళ దగ్గర తాకట్టు బిడుతూ లొంగూ బాటు ప్రదర్శిస్తూన్నారు. సుంకాలు విధిస్తూ దేశానికి తీవ్రనష్టం చేస్తున్నా, దేశం పట్ల అవమానకరంగా వ్యహరిస్తున్నా, ఎదురు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.దేశ పాలకులు. మన దేశ స్వతంత్ర విదేశాంగ విధానంలో అమెరికా జోక్యం మరింత పెరుగుతుంది. బయటి దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎలా ఉండాలో, దౌత్య సంబంధాలు ఎలా కొనసాగించాల నిధి అమెరికా నిర్దేశిస్తుంది. దేశానికి అవసరమైన ఆయిల్ ఎవరి దగ్గర కొనాలో కూడా అమెరికా నిర్దేశించడం సిగ్గుచేటు. బ్రిటీష్ వలసవాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వారసత్వం కలిగిన దేశం మనది.ఇప్పుడు అమెరికా ముందు మోకరిల్లడం దేశానికి అవమానకరం.ఈ సందర్భంలో మనకు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి కావాలి ఇప్పుడు.భగత్ సింగ్ ను ఉరి తీయుటకు ముందు ఇచ్చిన అంతిమ సందేశంలో, భారత దేశంలో పోరాటం స్వప్రయోజనాల కోసం సామాన్యుల శ్రమను కొద్దిమంది దోపిడీదారులు దోసుకున్నంతకాలం కొనసాగు తుందని అంటాడు. ప్రజలను దోచుకునే దోపిడీదారులు, స్వదేశీ వాళ్ళా, విదేశీ పెట్టుబడిదారులా అనేదానితో నిమిత్తం లేదంటాడు. సామ్యవాదాన్ని ఆయన శాస్త్రీయంగా నిర్వహిస్తూ, పెట్టుబడుదారితనాన్ని, వర్గాధిపత్యాన్ని నిర్మూలించేదే నిజమైన సామ్యవాదమనీ చెబుతాడు. మార్క్సిజాన్ని, వర్గ దృక్పథాన్ని ఆయన పూర్తిగా ఆమోదించాడని అన్నాడు.భగత్ సింగ్ సామ్రాజ వాదానికి, మతం, మతతత్వ రాజకీయాలకు, దోపిడీకి మాత్రమే మతోన్మాదానికి కూడా వ్యతిరేకి. అతను ఎప్పుడూ తనను నాస్తికుడుగానే భావించాడు. నేను నాస్తికుడు ఎందుకు అయ్యాను అంటూ తాను రాసిన వ్యాసంలో ఈ దేశంలో కులం,మతతత్వం, మతోన్మాదం పట్ల ఆయన ఆలోచనలు స్పష్టం చేస్తాయి. మతం వ్యక్తిగతం, మతతత్వం మన శత్రువు అని ఆయన స్పష్టం చేశాడు. మత విద్వేషంతో రగిలిపోతున్న హంతకులు ఎదుటివాడు వ్యక్తిగతంగా, ఏదో నేరం చేసినందుకు వాడిని చంపడం లేదని, వాడు హిందూ లేదా ముస్లిం లేదా సిక్కు మతాల వారిగా మనుషులను విభజిస్తూ ,ఆ మత కోణంలోనే చంపుతున్నారని వ్యాఖ్యానించారు.నేటి పరిస్థితుల్లో దేశమంటే, మతమే అన్న విధంగా మనుషులను విడగొట్టి, వైషమ్యాలు సృష్టిస్తున్నారు. మతానికి అతీతంగా వ్యవహరించే కొత్తతరం యువత రాబోతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తిని ముందుగా మానవుడుగా, ఆ తర్వాత భారతీయుడుగా ఆయన గుర్తించాడు. మతం, మూఢవిశ్వాసాల నుండి ప్రజలను విముక్తి చేయాల్సిన అవసరాన్ని భగత్ సింగ్ గుర్తించాడు. మతోన్మాదం వలసవాదం కంటే కూడా ప్రమాదకరమైనదని భగత్ సింగ్ చెప్పాడని అన్నారు.కుల సమస్య, అంటరానితనం పాటించడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించాడు. పెంపుడు కుక్కను.ఒల్లో.కూర్చోబెట్టుకుంటాం, కానీ సాటి మనిషినీ ముట్టుకుంటే మహిల పడిపోతాం ఎంత సిగ్గుచేటు. ఈ మాటలు షహీద్ భగత్ సింగ్ అంటరానితనం సమస్యపై రాసిన వ్యాసంలోనివి. మనదేశంలో ఉన్నన్ని దుర్భర పరిస్థితులు ప్రపంచంలో ఏ దేశంలోనూ ఉండవు. కులం పేరుతో వివక్షత పాటించడం, గుల్లలోకి.నిరాకరించడం,దాడులు, దౌర్జన్యాలు చేయడం నేటికి కూడా పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్నవి. నేడు దేశానికి మతోన్మాదం, మతతత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరంగా మారినవి. ఒకపక్క సామ్రాజ్యవాద దాడి, మరోవైపు మతోన్మాద దాడి జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం దేశంలోని కార్పోరేట్ ,మతతత్వ వాదులతో జతకట్టి ఈ దేశం మీద జంటగా దాడి చేస్తున్నది. దేశం పేరుతో ద్వేషం , విద్వేషాలు నింపుతున్నారు. ప్రశ్నించడం నేరంగా చూస్తున్నారు. కార్పొరేట్, మతతత్వ రాజకీయాలకి వ్యతిరేకంగా మాట్లాడితే దేహద్రోహ ముద్రలు వేస్తున్నారు. ప్రజల్లో పోరాడే చైతన్యాన్ని అణచివేస్తున్నారు. మతవాద, మితవాద రాజకీ యాలతో దేశంలో మతతత్వాన్ని నింపుతున్నారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతతత్వ, మతోన్మాద, కార్పోరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా,ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, రాజేష్, సాయి, వెంకన్న, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్లో బీసీలకు, జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రాస్తారోక'

**– పాల్గొన్న కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జ్ టివిఆర్**





వార్తాపత్రిక కార్వాన్ :అవినీతి అరాచక కమిషన్ల పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కార్వాన్ నియోజకవర్గం టోలిచౌకి చౌరస్తాలో రాస్తారోక లో పాల్గొన్న కార్వాన్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఇంచార్జ్ టి వి ఆర్ బీసీలకు బడ్జెట్లో జరిగిన అన్యాయం గురించి పార్టీ నాయకులతో కలిసి బయదేరుతున్న క్రమంలో ఆయనను పోలీసుకు బలవంతంగా అరెస్ట్ చేయడం జరిగింది, టీ వి ఆర్ మాట్లాడుతూ ఎన్నికల్లో సమయం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలు వాగ్దానాలను ఉంచి బీసీలను వంచించి అధికారంలోకి వచ్చి బీసీ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంనీకి బీసీ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన వెల్లడించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో బీసీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేయడం జరిగింది.



లేని పక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు న్యాయం జరిగే దాకా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉద్యమాలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది చేతగాని ప్రభుత్వం..
అరెస్టులతో భయపడేది లేదు ప్రజల కోసం ఎంత దూరమైన వెళ్తాం కాంగ్రెస్ ని ప్రశ్నిస్తే జవాబు రాదు... అరెస్ట్ !
ఇది కాంగ్రెస్ పార్టీ భయం? బీసీ ప్రజల సమస్యలకు జవాబులు లేక అరెస్టులు..
ప్రజా సమస్యలు ఇచ్చిన హామీలు తీర్చలేక అసలు ప్రభుత్వం దగ్గర జవాబు లేక అరెస్టులు చేయడం చేతగానితనం దొంగ మాటలు చెప్పి 2 సంవత్సరాలు గడిచిపోయింది, ప్రజలన్నీ గమనిస్తున్నారు, టోలిచౌకి చౌరస్తాలో, ప్రజల ఉద్దేశించి మాట్లాడారు, గుంపులు గుంపులుగా, పోలీసులు వచ్చి, టీవిఆర్, ను టిఆర్పి నాయకులను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కి తరలించారు, ఈ కార్యక్రమంలో సల్మా జాఫర్, ఉమాదేవి, కల్పన, లలిత, నంద బాయ్, నైనా బాయ్, హేమలత, సునీల్ ,అశోక్ ,ప్రభాకర్, జావిద్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**- అబ్బాయిపాలెం లో ఘనంగా భగత్ సింగ్**
**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న**



**వార్త ప్రతిక :-మరిపెడ :**భగత్ సింగ్, సుఖదేవ్ రాజ్ గురు స్ఫూర్తితో యువత ఆదర్శంగా ఉండాలని, ఎలాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా తన విలువైన జీవితాలను కాపాడుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సిపిఐ (ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిన్నా లచ్చన్న మాట్లాడుతూ దేశ స్వాతంత్రం ఉద్యమంలో పాల్గొనీ చిన్నతనంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేసిన గొప్ప విప్లవ వీరులు భగత్ సింగ్ సుఖదేవ్ రాజగోరులకు నేడు దేశవ్యాప్తంగా ఘనమైన నివాళులు అర్పిస్తున్నారన్నారు. వారి స్ఫూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలని యువత గంజాయి గుటక ఇతర మత్తు పదార్థాలకు అలవాటు గురై విలువైన జీవితాలను కోల్పోతున్నారని, దానిని నియంత్రించవలసిన ప్రభుత్వాలు నమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు లచ్చన్న ఆరోపించారు. మరోపక్క అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పేద దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాదం దాడులకు తెగబడుతూ ఇరాన్ పై దాడులు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. దాని యొక్క ప్రభావం మన దేశంపై తీవ్రమైన ఒత్తిడి పెరిగిందని ఎగుమతులు దిగుమతులు విషయంలో అమెరికా అడుగులకు మడుగులు ఒత్తుతూ మనదేశ పాలకులు. వ్యవహరి స్తున్నారన్నారు. మన పాలకుల తీరుతో దేశంలో గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ప్రజలపై కొనుగోలు భారం పడిందన్నారు. దేశ గురువుగా చలామణి అవుతున్న మన ప్రభుత్వ పెద్దలు.అంతర్జాతీయ పరిస్థితులపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. అమెరికన్ సామ్రాజ్యవాదం పెట్టుబడుదారి సమాజం పతనం అవుతున్న పరిస్థితులు ఉన్నాయని, రానున్న రోజుల్లో నేటి యువతరం వామపక్ష ఉద్యమాల వైపు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జినక ప్రమోద్, సీనియర్ నాయకులు జనక ఉపేందర్, నాయకులు జనక ఎర్ర వెంకన్న, జిన్న మాధవి, సైదులు, జామ్మూర్తి, కామిడ్ల వెంకన్న, రాములు, పార్వతి, ఉప్పలమ్మ, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ మైనార్టీలకు మోసం చేసింది



తెలంగాణ ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో నమ్మించి వంచించిందని. 'ముస్లిం డిక్లరేషన్' హామీలను ఈ బడ్జెట్‌లో తుంగలో తొక్కారు అని కోరుట్ల బి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం 300 కోట్లు ఉంటే, ఈ బడ్జెట్‌లో దాన్ని 100 కోట్లకు తగ్గించారు. 200 కోట్లు (66%) కోత విధించి ముస్లిం విద్యార్థుల చదువులను ఆపాలని చూస్తున్నారు ధ్వజమెత్తారు అలాగే ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ కింద '1 తులం బంగారం' ఇస్తామన్న హామీకి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇది పేద ముస్లిం ఆడబిడ్డలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గానికి 4,000 కిట్స్ ఇస్తే, కాంగ్రెస్ దాన్ని 1,200 కిట్స్కు తగ్గించింది. 70% పేద కుటుంబాలకు పండుగ కానుక దూరం చేశారని ప్రశ్నించారు..స్వయం ఉపాధి కింద లక్షా 20 వేల మంది యువత లోన్ల కోసం అప్లై చేసుకుంటే, ఒక్కరికైనా సబ్సిడీ ఇచ్చారా మైనార్టీ బంధు, కుట్టు మిషన్ల పంపిణీ పథకాలను ఎందుకు అటకెక్కించారు అని అన్నారు.. అలాగేగురుకులాల ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కార్పొరేట్ స్థాయిలో ఉన్న మైనారిటీ స్కూళ్లకు నిధులు ఆపేసి, మెస్ బిల్లులు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. గతంలో 204 మైనార్టీ గురుకుల స్కూలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక స్కూలు అయిన నిర్మాణం చేశారా అని ప్రశ్నించారు.. కనీసం ఉన్న స్కూల్లో కూడా నిధులు కేటాయించడం లేదని తెలిపారు.. ఈ విధంగా మైనార్టీలను కాకుండా సంపన్న వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు..ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, 15వ వార్డు కౌన్సిలర్ బాబా, 19వ వార్డు కౌన్సిలర్ ఎండి.మోసిన్, 32వ వార్డు కౌన్సిలర్ వసీం, నాయకులు ఎండి.సనావోద్దీన్, అస్లాం ఖురేషి, వసిక్ రెహ్మాన్, ఆబిద్ ఖాన్, ఇమ్రాన్, అజ్మత్, తైసీర్, నద్దు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

**- విప్లవ వీరుల ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలి**





**వార్త పత్రిక షాద్ నహార్ మార్చ్23:**భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావీరులు భగత్ సింగ్,రాజుగురు,సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్‌లో ఘన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో వారు ముఖ్య వక్తలుగా ప్రసంగించారు.వక్తలు తమ ప్రసంగాల్లో భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్‌లు కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, శోషణ రహిత వ్యవస్థ కోసం పోరాడిన గొప్ప విప్లవకారులని పేర్కొన్నారు. వారు భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపుతూ యువతలో ఆలోచనా స్వేచ్ఛ, ధైర్యం, త్యాగస్ఫూర్తిని నింపారని అన్నారు.భగత్ సింగ్ తన రచనలు, ప్రసంగాల ద్వారా సామాజిక అసమానతలు, కుల వివక్ష, ఆర్థిక దోపిడీపై తీవ్రంగా స్పందించారని, ఆయన కలలుగన్న సమాజం శోషణలేని సమాజమని వక్తలు వివరించారు. నేటి పరిస్థితుల్లో దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై తగ్గుతున్న నిధులు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, సామాజిక అసమానతలు,ఇవి భగత్ సింగ్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు హక్కులుగా అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భగత్ సింగ్ చూపిన మార్గంలోనే యువత పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ విద్యారంగాన్ని రక్షించడానికి విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమ వుతాయని పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ భగత్ సింగ్ భావజాలం కేవలం చరిత్ర పాఠాల్లో కాకుండా నేటి సమాజంలో కూడా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువజనులు విమర్శనాత్మక ఆలోచనతో సమాజ సమస్యలను అర్థం చేసుకుని పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు .కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటప్ప గారు మాట్లాడుతూ నాడు తెల్ల దొరలకు వ్యతిరేకంగా అమరులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ పోరాడుతూ అతి చిన్న వయసులో ఉరికొయ్యలని ముద్దాడితే నేటి పాలకులు మళ్లీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు దాసోహం అవుతూ ఆర్థిక సంపదను దోచిపెట్టడే కాకుండా దేశ సార్వభౌమత్వాన్ని కూడా అమెరికా లాంటి దేశాలకు తాకట్టు పెట్టుకున్న సందర్భంలో యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు కార్మిక సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమము జె వి వి కురుమయ్య అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల విద్యాధికారి శ్రీ టీ మనోహర్ గారు జె వి వి రాష్ట్ర కార్యదర్శి పి వెంకటరమణ గారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నర్సింలు జేఏసీ నాయకులు జనార్దన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్,టీ జి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, యువసత్తా లక్ష్మణ్ కుమార్, సిఐటియు నాయకులు చంద్రమౌళి, ఐద్వా లక్ష్మి , వివిధ ప్రజా సంఘాలు నాయకులు మహమ్మద్ బాబు కావాలి రాజు అదిల్, చరణ్,బబ్లు, అజయ్ రెడ్డి, చెర్రీ యశ్వంత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

# సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న నాయకులు




**వార్త పత్రిక గండిపేట్:** హైదర్ షాకోట్ డివిజన్, బైరాయిగూడ, బిఆర్ఎస్ నాయకులు, నరేష్ ఇంట్లో సోమవారం సత్యనారాయణ వ్రతం, నిర్వహించారు, సత్యనారాయణ వ్రతం కార్యక్రమానికి, గంధంగూడ, బైరాయిగూడ, హైదర్ షాకోట్, మాజీ కార్పొరేటర్లు, మంద రవీందర్ రెడ్డి, తలారి చంద్రశేఖర్,తలారి పద్మావతి పాండు, షాపురం శ్రీనాథ్ రెడ్డి, బోగల శ్రీనివాస్, గ్రామస్తులు సన్నిహితులు తదితరులు పాల్గొన్నరు.

# విరాళం అందజేత



**వార్తాపత్రిక గండిపేట్:** బండ్లగూడ జాగిర్, ఎర్రకుంట తండా ఇందిరమ్మ కాలనీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణం కోసం మాజీ కార్పొరేటర్ లంకల సంగారెడ్డి తమ వంతు సహాయంగా 50, 000/-వేల రూపాయలు నగదు రూపంలో అందించడం జరిగింది, మాజీ కార్పొరేటర్ లంకల సంగారెడ్డి కుటుంబానికి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సరి సంపదలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగుండాలని సేవాలాల్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యు లు ఆశీర్వదించారు.

# ప్రజా వాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసిన రాజన్న టీమ్






**వార్తాపత్రిక మూసాపేట్:**ఈరోజు మూసాపేట్ మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్ సభ్యులు బుల్లెట్ రవి గారి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఎల్లమ్మ బండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందని. రాత్రుల పూట గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక చర్యలు ఏవి జరగకుండా స్థానికులకు మేలు చేయగలరని కోరడం జరిగింది. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ నందు కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం మరియు వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం మిగతా 18 కాలనీల కు చెందిన వాసులకు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరంగా మారిందని ఇట్టి కమ్యూనిటీ హాల్ అన్ని కాలనీవాసులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వెంటనే ఫ్లెక్సీలను తొలగించి అట్టి వ్యక్తుల చెర నుండి కమ్యూనిటీ హాల్ కి రక్షణ కల్పించి అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డీసీ గారిని కోరడం జరిగింది. కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్యే కు ఆహ్వానం



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 23:** ప్రగతి నగర్‌లో జరగనున్న శ్రీరామనవమి వేడుకలు, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు.జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీ చత్రపతి శివాజీ పార్క్‌లో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకలకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్‌ను పార్క్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి పాల్గొన్నారు.(24వ తేదీ) ఉదయం 10 గంటలకు అలీఫ్ సర్కిల్ సమీపంలోని ప్రగతి నగర్‌లో జరగనున్న ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌ను విగ్రహ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ రెండు కార్యక్రమాలు ప్రాంతీయ ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బిజెపి నేతల గర్జన



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 23:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం సోమవారం బిజెపి నేతలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో గాజులరామారం మాజీ కార్పొరేటర్, తెలంగాణ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ గేటు వద్ద బీజేపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.
ప్రభుత్వం ప్రకటించిన "ఆరు గ్యారెంటీలు" అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసపూరిత హామీలతో తప్పుదారి పట్టించిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు తగిన నిధులు కేటాయించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ప్రజల కోసం శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న బీజేపీ శ్రేణులపై పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టులు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కమీషన్ల పాలన కొనసాగిస్తోంది. పేదల బతుకులతో ఆటలాడుతోందని విమర్శించారు. అసెంబ్లీ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమాలు ఆగవని నాయకులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దాసి నాగరాజు, సుబ్బారావు, రచ్చ చక్రధర్, బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు

**– తహసీల్దార్ కార్యాలయం ముట్టడించిన కాంగ్రెస్ నేతలు**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 23:** కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు, దేవస్థానాలకు కేటాయించిన భూములు భారీగా ఆక్రమణలకు గురవుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం కొండపై, పరశురాం గుడి సమీపంలో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం ఆక్రమించి, ఎటువంటి అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మల్లన్న దేవాలయం పక్కన ఉన్న సుమారు 1500 చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని ప్రహరీ గోడతో చుట్టుముట్టి, రెవెన్యూ శాఖ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. సోమయ్యనగర్‌కు ఆనుకొని ఉన్న దేవస్థానం భూమిని గతంలో కొందరు వ్యక్తులు దేవస్థానం అధికారులతో కిరాయి ఒప్పందం కుదుర్చుకుని వినియోగించుకున్నప్పటికీ, ప్రస్తుతం అదే స్థలాన్ని తమ సొంతమని పేర్కొంటూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లే మార్గంలో ప్రభుత్వ స్థలంలో శివాలయం నిర్మించి, దాని వెనుక ఉన్న ఖాళీ భూమిని పూర్తిగా ఆక్రమించి రేకులతో గదులు నిర్మిస్తున్న ఘటనను కూడా కాంగ్రెస్ నేతలు ప్రస్తావించారు. ఇక జగద్గిరిగుట్ట సర్వే నెంబర్ 348/1లోని ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురైందని, ఆ స్థలంలో అనధికార నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా జరుగుతున్న అన్ని నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమ కబ్జాలు మళ్లీ జరగకుండా ఆయా ప్రభుత్వ స్థలాల్లో స్పష్టమైన రెవెన్యూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ఈ ఫిర్యాదును తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట 126వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, అరుణ్ కుమార్, లక్ష్మణ్, చంద్రకళ, మాధవి రెడ్డి, షమీన్, వరలక్ష్మి, రమేష్, రవి తదితరులు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి వారం సంత వేలంలో సరికొత్త రికార్డు:రూ.13.50 లక్షలు





**వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి 23 :**టేకులపల్లి మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే ప్రసిద్ధ వారం సంత వేలం పాట ఈ ఏడాది భారీ ధర పలికింది. సోమవారం గోల్య తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో టేకులపల్లి మరియు గోల్య తండా ఉమ్మడి గ్రామపంచాయతీల సంత నిర్వహణ హక్కులను రూ.13,50,000/- (పదమూడు లక్షల యాభై వేల రూపాయలకు) మూడ్ వాసు దక్కించుకున్నారు. గత ఏడాది ఈ వేలం రూ.11.60 లక్షలు పలకగా, ఈసారి సుమారు రూ.1.90లక్షల అదనపు ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది. మండల పంచాయితీ అధికారి(ఎంపీ ఓ)జక్కుల గణేష్ గాంధీ, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్, మరియు గోల్య తండా సర్పంచ్ లకావత్ నాకా నాయక్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వేలం పాట నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా నగదు చెల్లించి సంత నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని విజేతకు సూచించారు. వేలం పాటలో ఆదాయం పెరగడం మండల ఆర్థిక పురోభివృద్ధికి సూచిక అని సర్పంచులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శోభన్, ప్రశాంత్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుల తల్లి కోవెలలో అవినీతి మరకలు : నిబంధనలను అమ్మేసుకున్న ఆర్.సి.ఓ



**వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి 23 :**భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని గిరిజన గురుకుల విద్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్ నియామకాలు మరియు బదిలీల్లో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని లంబాడ హక్కుల పోరాట సమితి ఆరోపించింది. ఈ మేరకు సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి(పిఓ) సమితి ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ, 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఈఎంఆర్ఎస్ (ఏకలవ్య) పాఠశాలల్లో ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబర్ పోస్టుల భర్తీలో పారదర్శకత లోపించిందని మండిపడ్డారు. అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులను పక్కన పెట్టి, భారీగా నగదు వసూలు చేసి అనర్హులకు పోస్టులు కట్టబెట్టారని వారు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఒక్కో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి నుండి సుమారు ?50,000/- లంచం తీసుకుని బదిలీలు చేశారని పేర్కొన్నారు. మహిళా గురుకులాల్లో పురుష అభ్యర్థు లను నియమించకూడదనే కనీస నిబంధనను పక్కన పెట్టి, ఆర్ సి ఓ స్వార్థ ప్రయోజనాల కోసం నియామకాలు చేపట్టారని ఆరోపించారు. నిరుద్యోగ గిరిజన యువతకు అన్యాయం చేస్తున్న ఆర్ సి ఓ మరియు ఇతర అధికారుల తీరుపై తక్షణమే విచారణ జరిపించాలని, బాధ్యులను విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐటిడిఏ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు మరియు బాధిత అభ్యర్థులు పాల్గొన్నారు.

## అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి

**– సిపిఐ నేత ఉమా మహేష్**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 23:** భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా జగద్గిరిగుట్టలో సిపిఐ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ భగత్ సింగ్ మార్గ్‌లో ఉన్న వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, "నేటి యువత కుల, మత రాజకీయాలకు లోనుకాకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ ఉంటేనే ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని, అదే విప్లవ వీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.
"భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహా విప్లవకారుడని, ఈ దేశంలో సహజ వనరులు ప్రజలందరికీ చెందాలని, ఎవరూ దోపిడీకి గురికాకుండా సమానత్వంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారని" పేర్కొన్నారు. "నేటి యువత నిజమైన విప్లవ వీరులైన భగత్ సింగ్, కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్ఫాఖుల్లా ఖాన్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల చరిత్రలను తెలుసుకుని స్ఫూర్తి పొందాలన్నారు. సమాజంలో చైతన్యం కల్పించడం కమ్యూనిస్టులు, మేధావులు, ఉపాధ్యాయుల బాధ్యత" అని ఉమా మహేష్ తెలిపారు.
ప్రజలు ప్రశ్నించే స్వభావాన్ని కోల్పోతే మళ్లీ బానిసత్వంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, విప్లవ వీరుల ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే. స్వామి అధ్యక్షత వహించగా, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి, రవి, యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ, మారెప్ప, సోమయ్య, సామెల్, ఆశప్ప, ఇమామ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పేరుతో సోషల్ మీడియా వేదికగా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై పోలీసులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలి

**– షాద్ నగర్ డివిజన్ పోలీస్ అధికారులు డిసిపి, ఏసిపి, సీఐ ,ఎస్ఐ దృష్టి పెట్టాలి**
**– టియుడబ్ల్యూజే (ఐజేయు) కార్యాలయం ప్రెస్ మీట్ లో డిమాండ్**



**వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 23:**మీడియా జర్నలిస్టుల పేరుతో సోషల్ మీడియా వేదికగా కొందరు వ్యక్తులు బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారి పై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని. టియుడబ్ల్యూజె(ఐజేయు)షాద్ నగర్ డివిజన్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇలియాజ్, సంయుక్త కార్యదర్శి అల్వాల దర్శన్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సమీ, టియు డబ్ల్యూ(ఐజేయు)షాద్ నగర్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో వారు మాట్లాడుతూ షాద్ నగర్ లో జరుగుతున్న పలు సంఘటనలకు స్పందిస్తూ మీడియాతో మాట్లాడారు. అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది సోషల్ మీడియా ముసుగులో మోసాలకు పాల్పడుతూ మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్న వారిపై పోలీస్ శాఖ వారు గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. కోరుతున్నాము. సోషల్ మీడియా ముసుగులో బ్లాక్ మెయిల్ కు ప్రదర్శిస్తున్న కొందరి ప్రవర్తనతో నిజాయితీగా పనిచ్చేస్తున విలేకరులకు చెడ్డపేరు వస్తుంది కాబట్టి బ్లాక్మెయిల్ లకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సోషల్ మీడియాలో నిత్యం జరుగుతున్న తంతును పోలీసులు నిఘా పెట్టాలని వారు కోరారు.

# ప్రజా పాలన పేరిట మోసం,,, కాంగ్రెస్ ప్రభుత్వం దాష్టీకం...

**– కాంగ్రెస్‌పై బీజేపీ ఆగ్రహం, అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత**





**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 23:** ప్రజా పాలన పేరిట ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేయడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు"మేము పాలకులు కాదు, సేవకులం" అంటూ పెద్దఎత్తున హామీలు ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మాటలను పూర్తిగా విస్మరించి ప్రజలపై రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ తీవ్రంగా విమర్శించారు. ప్రజా పాలన పేరిట ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల ఆశలను తుంగలో తొక్కుతోందని ఆయన ఆరోపించారు. సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కేవలం ఎన్నికల హామీలుగానే మిగిలిపోయాయని బీజేపీ నాయకులు మండిపడ్డారు. తెలంగాణ ప్రజల తరపున తమ గళాన్ని వినిపించేందుకు అసెంబ్లీని ముట్టడించేందుకు ప్రయత్నించిన బీజేపీ శ్రేణులు, ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. అసెంబ్లీ సమీపంలో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు, ముందుగానే అప్రమత్తమై బీజేపీ నాయకులను అడ్డుకున్నారు. అయినప్పటికీ ఆగ్రహంతో ఉన్న కార్యకర్తలు బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని సికింద్రాబాద్ సమీపంలోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా కాంతి కిరణ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయడం అసాధ్యమని తెలిసినా ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి లక్షల రూపాయలు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ హామీని ఎలా నెరవేర్చగలదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌తో పోల్చితే ఈ హామీలు పూర్తిగా అసాధ్యమని పేర్కొన్నారు. పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలను నిలిపివేసి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితిని బీజేపీ చూస్తూ ఊరుకోదని, పేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మరింత తీవ్రంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. 2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసి నిజమైన ప్రజా పాలన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు, సునీల్ కుమార్, అనిల్, రాందాస్, అరవింద్, ఎస్. రాజు, తులసి, అనురాధ, జయదీప్, సుభాష్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, నిజాంపేట బీజేపీ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపై ప్రభుత్వం మౌనమెందుకు

**– అసెంబ్లీలో కేపీ వివేకానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైర్**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 23:** పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్, బకాయిల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెంటనే సరిదిద్దాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అసెంబ్లీలో డిమాండ్ చేశారు.
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2026-27 ఐదవ రోజు జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా "రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు -- పెండింగ్ బకాయిల చెల్లింపులు"అంశంపై బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ," రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగులు తమకు రావాల్సిన బెనిఫిట్స్, బకాయిల కోసం రోడ్లపై ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 30-40 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు వారి కష్టానికి తగిన ఫలితం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది"అని మండిపడ్డారు."ఉద్యోగులు తమ జీవితాన్ని రాష్ట్ర అభివృద్ధికి అంకితం చేసి, ప్రభుత్వానికి రూపాయి రూపాయిగా కూడబెట్టిన డబ్బులను తిరిగి పొందడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు ఈ పరిస్థితులు ఉద్యోగుల్లో తీవ్ర అభద్రతను కలిగిస్తున్నాయి"అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో సిపిఎస్‌కు బదులుగా ఓపీఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. "ఇది స్పష్టమైన మోసం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వమే పదివేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని అంగీకరించినప్పటికీ, నెలకు 700 కోట్లు చెల్లిస్తామని చెప్పిన హామీ అమలుపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు."ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి సారి కోర్టులను ఆశ్రయించి, కోర్టుల ఆదేశాలతోనే తమ హక్కులను పొందాల్సిన దుస్థితి నెలకొనడం బాధాకరమని పేర్కొన్నారు."ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ఇంకా, బకాయిలు అందక ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మైసయ్య అనే రిటైర్డ్ పోలీస్ ఉద్యోగి, జనగామ జిల్లాకు చెందిన శ్రీనివాస్ వంటి ఘటనలను ఉదాహరణగా చూపిస్తూ, "ప్రభుత్వం స్పందిం చకపోతే ఇలాంటి విషాదాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు."ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, రిటైర్డ్ ఉద్యోగులకు భరోసా కలిగించేలా బకాయిల చెల్లింపులపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. వారి హక్కులను వెంటనే అందించాలని కేపీ వివేకానంద్ స్పష్టం చేశారు.

# రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు అందుకున్న కర్క నాగరాజు




**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 23:** సామాజిక సేవ, ట్రేడ్ యూనియన్ నాయకత్వంలో విశిష్ట సేవలకు గాను కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కర్క నాగరాజు రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు--2026 అందుకున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్‌కు చెందిన ఐఎన్టీయూసీ, పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్క నాగరాజు ప్రతిష్టాత్మక రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు--2026కు ఎంపికై గౌరవాన్ని అందుకున్నారు. ఈ అవార్డును కోల్ కతా నగరంలోని బెహెల శరత్ సదన్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెహతాబ్ హుస్సేన్ చేతుల మీదుగా అందజేశారు.
సోషల్ సర్వీస్, ట్రేడ్ యూనియన్ లీడర్ షిప్ విభాగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ అవార్డుకు ఎంపిక చేసింది. అవార్డు స్వీకరించిన అనంతరం కర్క నాగరాజు మీడియాతో మాట్లాడుతూ, "ఈ అవార్డు అందుకోవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని, తాను చేసిన సామాజిక సేవలు, కార్మికుల కోసం చేసిన కృషిని గుర్తించి ఈ గౌరవం అందించడం నాకు గర్వకారణం అని తెలిపారు.
"ఈ అవార్డు వ్యక్తిగత విజయమే కాకుండా, నా ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని, కార్మికుల సంక్షేమం, సమాజ అభ్యున్నతి కోసం మరింత కృషి చేయాల్సిన బాధ్యత ఈ అవార్డు ద్వారా తనపై పెరిగిందని అన్నారు. నాయకత్వం అనేది పదవి కాదని బాధ్యత, అంకితభావం, సేవ అనే విలువలతో ఉండాలని, ప్రతి సవాలులో నాతో పాటు నిలిచిన కార్మికులు, మద్దతుదారులు, కుటుంబ సభ్యులందరికీ ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో బెంగాలీ సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు పలువురు విశిష్టులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను హతమార్చిన భర్త

**– బైక్‌పై శవాన్ని తీసుకెళ్లి పొలాల్లో పడేసిన భర్త!**
**– హత్య వివరాలు మీడియాకు వెల్లడించిన షాద్ నగర్ ఏసీపీ నారాయణ**




**వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 23:**ఇతరులతో చనువుగా ఉంటోందని భార్యను అత్యంత కిరాతకంగా చంపిన ఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. హత్య కు సంబంధించిన పూర్తి వివరాలు సోమవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాకు వివరించారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఘటన వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31), అదే ప్రాంతానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33)ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది. శోభకు అంతకుముందే వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన వీరి సంసారంలో నర్సింలు మద్యానికి బానిస కావడంతో గొడవలు మొదలయ్యాయి. వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలోని తన తల్లి వద్ద నివసిస్తోంది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఎలాగైనా ఆమెను అంతమొందించాలని పథకం వేశాడు.మాయమాటలతో పిలిపించి.. ఈ నెల 21న నీ కొడుక్కి సైకిల్ ఇప్పిస్తాను, మహబూబ్‌నగర్‌కు రా అని నర్సింలు శోభను నమ్మించి పిలిపించాడు. ఆమె తన కుమార్తెతో కలిసి రాగా, తన గదికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. అక్కడ మళ్లీ గొడవ జరగడంతో, ముందే సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా రక్తపు మరకలను శుభ్రం చేశాడు. అర్ధరాత్రి సమయంలో శోభ మృతదేహాన్ని మూటకట్టి, బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై పెట్టుకున్నాడు. దానిపైనే తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని, రంగారెడ్డిగూడెం శివారులోని ఓ పొలం గట్టున పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గమనించి, సోమవారం ఉదయం లింగంపల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, హత్యకు వాడిన రాయి, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మీడియా కు వివరించారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్,
శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ
కమిషనర్, షాద్‌నగర్ డీసీపీ అభినందించారు.

# బంగారు తెలంగాణ మన లక్ష్యం కావాలి

**– పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి**
**– నర్కూడ గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు**






**నమస్తే భారత్, రాజేంద్రనగర్, మార్చి 23 :** బంగారు తెలంగాణ మన లక్ష్యం కావాలని, ప్రతి ఒక్కరు కూడా పార్టీ బలోపేతాన్ని కృషి చేయాలని తెరాస పార్టీ సీనియర్ నేతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో సోమవారంమండల పార్టీ అధ్యక్షులు మంచెర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో నర్కూడ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నూతన కమిటీ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్ , శంషాబాద్ మాజీ ఎంపీపీ శ్రీమతి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ చిలకమర్రి నరసింహ , మండల్ బీసీ సెల్ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా,నర్కూడ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్కుంట బాబు హాజరై నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా నర్కూడ గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ చౌటా మహేష్ యాదవ్ ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు .ఉపాధ్యక్షులుగా లింగం శ్రీశైలం, మంకాల వినోద్ కుమార్ నియమితులయ్యారని తెలిపారు .యువజన విభాగం అధ్యక్షుడిగా ఉదయ్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా సంతపురి రఘు ,బీసీ సెల్ అధ్యక్షుడిగా గాజుల సతీష్ గారు, ఉపాధ్యక్షుడిగా బూర్కుంట రాకేష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కే. ప్రమోద్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బి. సుధాకర్ ,నియమితులయ్యారన్నారు .ఈ సందర్భంగా మండల నాయకత్వం నూతన కమిటీకి బాధ్యతలు అప్పగిస్తూ, గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు .నూతన అధ్యక్షుడు చోటా మహేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నర్కూడ గ్రామంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అండగా ఉంటామని తెలిపారు.ఆదివారం నాడు శ్రీ బూర్కుంట సతీష్ ఆధ్వర్యంలో నర్కూడ గ్రామంలోని బీజేపీ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో రాజేందర్ గౌడ్, జంగా చారి, బిజారపు అరవింద్, నరసింహ చారి, పాశం మురళి, కొండ అఖిల్, కమ్మరి రాజు, అఖిల్ చారి తదితరులు ఉన్నారు

# అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం:టేకులపల్లిలో ఘనంగా భగత్ సింగ్,రాజగురు,సుఖ్‌దేవ్ వర్థంతి వేడుకలు







**వార్తపత్రిక:టేకులపల్లి,మార్చి 23 :**భారత స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ కెరటాలుగా ఎగిసిపడి,దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులు భగత్ సింగ్,రా జగురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్థంతి సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.సోమవారం సాయంత్రం టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం సెంటర్ నుండి బోడు రోడ్డు కూడలి వరకు యువత భారీ ఎత్తున కాగడాల ప్రదర్శన నిర్వహించారు.బోడు రోడ్డు కూడలిలో పి వై ఎల్ మండల అధ్యక్షుడు కోడం రవి అధ్యక్షతన జరిగిన సభలో,పి వై ఎల్ మండల కార్యదర్శి తోటకూరి సతీష్,మరియు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ ప్రసంగిస్తూ అమరవీరుల త్యాగాలను కొనియాడారు.కేవలం 23 ఏళ్ల ప్రాయంలోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్, రాజగు రు,సుఖ్‌దేవ్‌లు నేటి యువతకు దిశానిర్దేశం చేసే ధ్రువతా రలు. తెల్లదొరల పాలన నుండి విముక్తి పొంది,పేదరికం మరియు దోపిడీ లేని సమసమాజం రావాలన్నది వారి కల.ఆ ఆశయ సాధనలో యువత ముందుకు సాగాలి.విదేశీ సంస్కృతి మరియు సామ్రాజ్యవాద పోకడల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,దేశ ప్రయోజనాల కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు.యుద్ధాల వల్ల గ్యాస్,పెట్రోల్,డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్న ంటుతా యని,తద్వారా పేద,మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.యుద్ధ నివారణ చర్యలలో భారత ప్రధాని మరియు ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రదర్శించాలని,యుద్ధాలను అడ్డుకోవడంలో చొరవ చూపాలని డిమాండ్ చేశారు.భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవ వీరులు భగత్ సింగ్,రాజగురు,సుఖ్‌దేవ్‌లను 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం లాహోర్ జైలులో ఉరితీసింది.వారు చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడి,దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.వారి బలిదానమే నేటి యువతకు స్ఫూర్తిదాయకం.ఈ కార్యక్రమంలో ఎట్టి ప్రశాంత్,మేకల వినోద్,చి రంజీవి, మహేష్,క్రాంతి కుమార్,విరాట్ మరియు ఇతర యువజన సంఘం నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం..

వార్తాపత్రిక గండిపేట్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు, వక్తలు మాట్లాడుతూ;విప్లవ వీరుల ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలి భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావీరులు భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల 95వ వర్థంతి ని బండ్లగూడ లో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో యాఖుఖీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.వక్తలు తమ ప్రసంగాల్లో భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్‌లు కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, శోషణ రహిత వ్యవస్థ కోసం పోరాడిన గొప్ప విప్లవకారులని పేర్కొన్నారు. వారు భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపుతూ యువతలో ఆలోచనా స్వేచ్ఛ, ధైర్యం, త్యాగస్ఫూర్తిని నింపారని అన్నారు.
భగత్ సింగ్ తన రచనలు, ప్రసంగాల ద్వారా సామాజిక అసమానతలు, కుల వివక్ష, ఆర్థిక దోపిడీపై తీవ్రంగా స్పందించారని, ఆయన కలలుగన్న సమాజం శోషణలేని సమాజమని వక్తలు వివరించారు. నేటి పరిస్థితుల్లో దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై తగ్గుతున్న నిధులు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, సామాజిక అసమానతలు, ఇవి భగత్ సింగ్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు హక్కులుగా అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భగత్ సింగ్ చూపిన మార్గంలోనే యువత పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.యాఖుఖీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ. వెంకటప్ప మాట్లాడుతూ విద్యారంగాన్ని రక్షించడానికి విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. యాఖుఖీ జిల్లా కార్యదర్శి రఘుపాల్ మాట ్లాడుతూ నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.
జిల్లా కార్యదర్శి జి. భగవంత్ రాజ్ మాట్లాడుతూ భగత్ సింగ్ భావజాలం కేవలం చరిత్ర పాఠాల్లో కాకుండా నేటి సమాజంలో కూడా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువజనులు విమర్శనాత్మక ఆలోచనతో సమాజ సమస్యలను అర్థం చేసుకుని పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో యాఖుఖీ సీనియర్ నాయకులు ఎ. భీమ్ రెడ్డి మాట్లాడుతూ నాడు తెల్ల దొరలకు వ్యతిరేకంగా అమరులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ పోరాడుతూ అతి చిన్న వయసులో ఉరికొయ్యలని ముద్దాడితే నేటి పాలకులు మళ్లీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు దాసోహం అవుతూ ఆర్థిక సంపదను దోచిపెట్టాడే కాకుండా దేశ సార్వభౌమత్వాన్ని కూడా అమెరికా లాంటి దేశాలకు తాకట్టు పెట్టుకున్న సందర్భంలో యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. రిపోర్టర్ జి. నరేష్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ చరిత్రను చదివి విద్యార్థి ఉద్యమంలో పాల్గొన్నాను, వారి ఆశయాలను ముందుతారాలకు తీసుకుపోయే బాధ్యత మనదే అన్నారు.ఈ కార్యక్రమంలో సూఖుఖీ నాయకులు వీఎ. మజీద్, హనుమంతు, వీ. మధు, వెంకటస్వామి,
ప్రభాకర్, మదన్ కుమార్, =. లింగరాజు
తదితరులు పాల్గొన్నారు.



# క్రెడిట్ అవుతున్న రైతు భరోసా డబ్బులు




హైదరాబాద్ :యాసంగి సీజన్‌కు సంబంధించి పంటల పెట్టుబడి కోసం తెలంగాణ ప్రభుత్వం మొదటి విడతలో 68,89,955 మంది రైతులకు రూ.3,446.94 కోట్ల రైతు భరోసా నిధులను ఆదివారం విడుదల చేసింది. సిద్ధిపేట జిల్లా నర్మెటలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ల్యాప్‌టాప్‌లో బటన్ నొక్కి నిధుల విడుదలకు గ్రీన్? సిగ్నల్ ఇచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి.మొదటి విడతలో ఎకరం వరకు భూమి ఉన్న వారిని పరిగణనలోకి తీసుకొని 57,44,907.19 ఎకరాలకు ఈ సాయం విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఎకరాకు రూ.6 వేల చొప్పున నిధులను విడుదల చేశారు. నిధుల్లో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 5,22,313 మంది రైతులకు రూ.268.57 కోట్లు విడుదల అయ్యాయి. అత్యల్పంగా మేడ్చల్ జిల్లాలో 24,935 మంది రైతులకు రూ.10.43 కోట్లు రిలీజ్ అయ్యాయి. సోమవారం ఉదయం నుంచి రైతుల ఖాతాల్లో నిధులు జమ అవుతాయని, ఆ మేరకు బ్యాంకుల నుంచి మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు వస్తాయని వ్యవసా య శాఖ అధికారులు తెలిపారు. ఎకరం వరకు భూమి ఉండి, రైతు భరోసా నిధులు జమ కాని వారు సంబంధిత వ్యవసాయాధికారిని సంప్ర దించాలని కోరారు.ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు : తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరిలో తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేస్తారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయి. రెండో విడతగా 20 రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లను విడుదల చేస్తారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి.ఆర్థిక సమస్యలున్నా సరే : సిద్దిపేట సభలో నిధుల విడుదల సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకడుగు వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి : తెలంగాణ ప్రాంతం నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా, ఒక్కో పంటకు ప్రసిద్ధి. తెలంగాణలో సారవంతమైన భూములున్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

# సీఎం పాత్ర పోషిస్తా.. మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి 23 : తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన శైలిలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తనకున్న సంబంధం గురించి, సినిమాల్లో తన నటనాభిలాష గురించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నుంచి సినిమా వేషాల వరకు మల్లారెడ్డి ఎప్పుడూ తన మాట తీరుతో వార్తల్లో నిలుస్తుంటారు. ఈరోజు అసెంబ్లీలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేస్తూ మల్లారెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు.రేవంత్‌రెడ్డిని సీఎం చేసింది నేనే.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురించి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్‌రెడ్డి మినహా మరో పవర్‌ఫుల్ నాయకుడు లేరని తాను గతంలోనే చెప్పానని గుర్తుచేశారు. గతంలో జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో రేవంత్ ఒక్కరే గట్టి నాయకుడని తాను నొక్కి చెప్పినట్లు ప్రస్తావించారు. 'రాజకీయాలు ఎలా ఉన్నా.. ఎవరు అవునన్నా, కాదన్నా తాను, రేవంత్‌రెడ్డి అన్నదమ్ములమే' మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.ఉస్తాద్ భగత్ సింగ్‌లో విలన్ ఆఫర్.సినిమాలపై తనకున్న మక్కువను మల్లారెడ్డి మరోసారి బయటపెట్టారు. ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ నటుడు పవన్ కల్యాణ్ హీరోగా నటించి, ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో విలన్ పాత్ర కోసం దర్శకుడు హరీశ్‌శంకర్ తనను అడిగారని పేర్కొన్నారు. అయితే, ఆ విలన్ పాత్రకు తాను నో చెప్పానని ఆయన తెలిపారు.సీఎం కావాలనే కోరిక' రియల్ లైఫ్‌లో కాకపోయినా, రీల్ లైఫ్ లోనైనా' ముఖ్యమంత్రి కావాలని ఉందంటూ తన మనసులో మాటను చెప్పారు. సినిమాల్లో తనకు ముఖ్యమంత్రి పాత్ర చేయాలని బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు.. పోలీస్ కస్టడీకి పైలట్ రోహిత్ రెడ్డి సహా ముగ్గురు నిందితులు





హైదరాబాద్ :తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పెను సంచలనం రేపిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో దర్యాప్తు శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో 11 మందికి డ్రగ్స్ టెస్ట్‌లు చేయగా.. వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇందులో ఇప్పటివరకు ముగ్గురు నిందితులను మాత్రమే అరెస్ట్ చేశారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డితోపాటు ఆయన సోదరుడు రితేష్ రెడ్డి.. ఢిల్లీకి చెందిన బిజినెస్‌మెన్ నమిత్ శర్మలను పోలీసులు అదే రోజు అరెస్ట్ చేసి.. కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే. అయితే నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తాజాగా పోలీసులు వేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది.ఈ మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న పైలట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలను పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ కోర్టు సోమవారం కీలక తీర్పు ఇచ్చింది. దీంతో ఈ ముగ్గురు నిందితులను.. పోలీసులు 3 రోజుల పాటు విచారణ చేయనున్నారు. వీరిని విచారించడం ద్వారా డ్రగ్స్ నెట్‌వర్క్ మూలాలు ఎక్కడ ఉన్నాయి.. డ్రగ్స్ సరఫరాదారుల వివరాలను రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న ఈ ముగ్గురు నిందితులను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని.. రహస్య ప్రాంతానికి తరలించి విచారణ చేసే అవకాశాలు ఉన్నాయి. అసలు ఈ డ్రగ్స్ పార్టీ వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు.. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారు.. వారి ప్రమేయం ఏంటి అనే కోణంలో సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేయనున్నారు.ఈనెల 14వ తేదీన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతోందని వచ్చిన పక్కా సమాచారంతో మొయినాబాద్ పోలీసులతో కలిసి తెలంగాణ ఈగల్ టీమ్ సంయుక్తంగా దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో డ్రగ్స్‌తో పాటు పలు ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక ఈ దాడుల సమయంలో పోలీసులు, అధికారులపైకి నమిత్ శర్మ కాల్పులు ం పెను సంచలనంగా మారింది. పైలట్ రోహిత్ రెడ్డి ఆదేశాలతోనే నమిత్ శర్మ కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు.

# బియ్యం ఎగుమతులపై పోరు: అసెంబ్లీలో హరీశ్‌రావు, ఉత్తమ్ మధ్య మాటల యుద్ధం



హైదరాబాద్, మార్చి 23 : తెలంగాణ అసెంబ్లీలో బియ్యం ఎగుమతులపై సోమవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపి ంచారు. భారీ కుంభకోణం జరిగిందని అవన్నీ నిరాధారమైన వ్యాఖ్యలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొట్టిపారేశారు.హరీశ్‌రావు ఆరోపణలు.బియ్యం ఎగుమతుల్లో పెద్ద స్కామ్ జరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. బియ్యం ఎగుమతిని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇవ్వకుండా ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ఎలా కట్టబెట్టారు? దీనికి టెండర్లు పిలిచారా? లేదా నామినేషన్ పద్ధతిలో ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా కాకినాడ పోర్టులో బియ్యం నిల్వ ఉంచితే అవి పాడైపోవా? వాటి నాణ్యత ఏమైందని నిలదీశారు.సలహాదారు ఎంపికపై ప్రశ్నలు. ప్రేమ్ చంద్ అనే వ్యక్తిని సలహాదారుగా నియమించడాన్నిహరీశ్‌రావు తప్పుబట్టారు. ఒక 'ఘరానా మోసగాడిని' సలహాదారుగా ఎలా పెట్టుకున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ వేసి విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్‌హరీశ్‌రావు మాటలన్నీ అబద్ధాలేనని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు ఏదైనా రికమండేషన్ చేస్తే అధికారులు వినకపోతే, వెంటనే దానిని స్కామ్ అనడం ఆయనకు అలవాటని ఎద్దేవా చేశారు.తొలిసారి ఎగుమతి..తెలంగాణ చరిత్రలో మొదటిసారిగా ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేశామని, ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరని మంత్రి స్పష్టం చేశారు. సివిల్ సప్లైస్ విభాగంలో ఎలాంటి స్కామ్ జరగలేదని, హరీశ్‌రావు కేవలం సభను పక్కదారి పట్టించడానికి సత్యదూరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు శంషాబాద్ లో జరిగే గౌడ సంక్షేమ సంఘం మహాసభను విజయవంతం చేయాలి

**– ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్, మార్చి 23 : నేడు శంషాబాద్ లో జరిగే గౌడ సంక్షేమ సంఘం మహాసభలను విజయవంతం చేయాలని గౌడ సంఘం నేతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మంగళవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెస్ గార్డెన్ తుండుపల్లిలో జరిగే గౌడ సంక్షేమ సంఘం మహాసభ ను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేం దనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని గౌడ సంక్షేమానికి సంబంధించిన ముఖ్య విషయాలపై చర్చలు జరగనున్నాయని తెలిపారు. గౌడ సోదరులందరూ కూడా భారీ సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు.. త్వరలో డీఏ బకాయిలు, డిప్యూటీ సీఎం కీలక ప్రకటన



హైదరాబాద్, మార్చి 23 : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. డీఏ బకాయిలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. త్వరలోనే డీఏ బకాయిలు ఉద్యోగులకు చెల్లిస్తామని అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. ఇవాళ నాలుగో రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగా.. ప్రశ్నోత్తరాల సమయంలో ఉద్యోగుల సమస్యలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఐదు డీఏలు ఎప్పటిలోగా చెల్లిస్తారో స్పష్టంగా చెప్పాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఆర్‌సీని మళ్లీ పొడిగించే ఆలోచన ఉందా లేదా అనే విషయంపై కూడా స్పష్టతనివ్వాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు వైద్యం సరిగా అందడం లేదని.. వారికి ఇవ్వాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎక్కడికి వెళ్లినా పీఆర్‌సీ, డీఏల గురించే ఉద్యోగులు అడుగుతున్నారని మరో సభ్యుడు కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పీఆర్‌సీని ఎప్పుడు నియమిస్తారో ఆర్థికమంత్రి భట్టి చెప్పాలని.. విశ్రాంత ఉద్యోగుల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తుందని చెప్పారు. ఉద్యోగులను ఇవ్వాల్సిన డీఏ బకాయిలు గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని అన్నారు. మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని.. డీఏ బకాయిలు త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. పదవీ విరమణ ప్రయోజనాలు గత ప్రభుత్వం చెల్లించలేదని రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారని విమర్శించారు. దానివల్ల తమ ప్రభుత్వంపై అదనపు భారం పడిందన్నారు.గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టారని అన్నారు. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని అన్నారు. పెండింగ్ బకాయిల కింద ప్రతి నెలా రూ.700 కోట్లు ఇస్తున్నామన్నారు. మానవీయ కోణం ఉంది కాబట్టే ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని వెల్లడించారు. ఉద్యోగులకు నగదురహిత ఆరోగ్య కార్డు ఇస్తున్నామని..రూ.కోటీ 20 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఉద్యోగులను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.కాగా, ఈ ప్రభుత్వ చేతల్లో మానవీయ కోణం కనిపించడం లేదని పీఆర్‌సీ, డీఏల బకాయిల గురించి డిప్యూటీ సీఎం భట్టి స్పష్టంగా చెప్పటం లేదని హరీష్ రావు అసహనం వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగులకు బకాయిలు ఎప్పుడు ఇస్తారో స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రభుత్వ వివరణ పట్ల నిరసన తెలుపుతూ వాకౌట్ చేసి సభ నుంచి వెళ్లిపోయారు.

# అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం




కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాష్ట్ర మోరియా జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు వైఫల్యాన్ని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట పోలీస్ వారు ఉమ్మడి గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత గారిని జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి గారిని మరియు యువ మోర్చా రాష్ట్ర నాయకులు కుమార్ యాదవ్ గారు ముందస్తు అరెస్టు చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ప్రజా సమస్యలపై పోరాడుతూ ఉంటే ముందస్తు అరెస్టులు చేసి ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమాన్ని ఆపలేరని చెప్పడం జరిగింది.

# ఘోర ప్రమాదం: మాగంటి గోపినాథ్ కుమార్తెలకు గాయాలు



హైదరాబాద్, మార్చి 23 : హైదరాబాద్ శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్డు పై (ఆదివారం) అర్ధరాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుమార్తెలు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురికావడం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.డీసీఎంను ఢీకొన్న కారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న ప్పా (తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ) సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గచ్చిబౌలి వైపు వస్తుండగా నార్సింగి సమీపంలో ఈ ఘటన జరిగింది. రోడ్డుపై ముందు వెళుతున్న ఒక డీసీఎం వాహనాన్ని మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ఉన్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో మొత్తం ముగ్గురు ఉన్నారు. అందులో మాగంటి గోపీనాథ్ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.క్షతగాత్రుల పరిస్థితి..ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. రెండో కుమార్తె స్వల్ప గాయాలతో క్షేమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులను వెంటనే గచ్చిబౌలిలోని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అక్కడ వారికి అత్యవసర వైద్య చికిత్స కొనసాగుతోంది పోలీసుల ప్రాథమిక దర్యాప్తు.నార్సింగి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. కారు అతివేగం కారణంగానే నియంత్రణ కోల్పోయి డీసీఎంను ఢీకొట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి తిరిగి వస్తున్న సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది.

## ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌తో పరిశ్రమల హబ్‌గా విశాఖ ప్రాంతం: మంత్రి అనగాని



**అమరావతి, మార్చి 23:** ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని ఆయన అభివర్ణించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ. 1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరగనుందని మంత్రి అనగాని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా రూ. 11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6 వేల ఉద్యోగాలు పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.

# అమరావతిలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలు: మంత్రి నారాయణ



**అమరావతి, మార్చి 23 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతిలో ఐకానిక్ భవనాలుఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మరో ఐదు టవర్లు.. అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నిబంధనల అమలుఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్‌ఆర్) రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు పేర్కొన్నారు. నిధుల సమీకరణ..రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చు కుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# మా అబ్బాయికి హార్ట్ సర్జరీ చేశారు ఆ రోజు కారు లేకపోవడంతోనే, ఆధారాలు ఉన్నాయి



**ఏలూరు:** హైదరాబాద్ మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ పార్టీ కేసు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయ్యింది. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ ఎపిసోడ్‌పై టీడీపీ అధినేత చంద్రబాబు సీరియస్ కాగా.. ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు షోకాజు నోటీసులు జారీ చేసి వివరణ కోరారు. వెంటనే ఎంపీ మహేష్ కుమార్ అధిష్టానానికి డ్రగ్స్ పార్టీ అంశంపై వివరణ ఇచ్చారు. తాజాగా ఈ ఎపిసోడ్‌పై మహేష్ తండ్రి, మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించారు. తన కుమారుడు మహేష్ కుమార్డ్రగ్స్ తీసుకోలేదని. ఆయన ఎలాంటి తప్పు చేయలేదన్నారు పుట్టా సుధాకర్ యాదవ్. మహేష్‌కు 2021లో హార్ట్ ఆపరేషన్ జరిగిందని.. అప్పటి నుంచి డాక్టర్లు జాగ్రత్తగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారన్నారు. అలాంటిది తన కుమారుడు డ్రగ్స్ ఎలా తీసుకుంటాడని ప్రశ్నించారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో మహేష్ కుమార్‌కు అన్ని రకాల టెస్టులు చేయించామని.. అన్ని నెగిటివ్ రిపోర్టులు వచ్చాయన్నారు. టీడీపీ అధిష్టానానికి అన్ని విషయాలు వివరించామని చెప్పుకొచ్చారు. ఇక పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుం దన్నారు. మహేష్‌కు డ్రగ్స్ తీసుకునే అలవాటు లేదన్నారు సుధాకర్ యాదవ్. మొయినాబాద్‌లో పార్టీ ఉందని పిలిస్తేనే తన కుమారుడు వెళ్లారని.. కానీ అక్కడ పరిస్థితులు చూసి మహేష్ వెంటనే బయటకు వద్దామనుకున్నా రని.. కానీ కారు లేకపోవడం వల్ల అక్కడే ఉండిపోయారని వివరించారు. టెస్ట్ కోసం మహేష్ బ్లడ్ తీసుకోకుండా పాజిటివ్ ఎలా వస్తుందని ప్రశ్నించారు. బ్లడ్ తీసుకుని టెస్ట్‌కు పంపిస్తే రిపోర్ట్ రావడానికి 48 గంటల సమయం పడుతుందని.. తాము మహేష్‌కు ఢిల్లీ ఎయిమ్స్‌లో టెస్ట్ చేయిస్తే 48 గంటల తర్వాత రిపోర్ట్ వచ్చిందన్నారు. అలాంటిది కొన్ని గంటల వ్యవధిలోనే బ్లడ్ రిపోర్ట్ ఎలా వచ్చిందని అనుమానం వ్యక్తం చేసేలా మాట్లాడారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయా లనే ఈ విషయాలన్నీ ప్రస్తావిస్తున్నానని.. ఈ కేసులో విచారణ పూర్తైన తర్వాత ఆధారాలతో సహా మీడియా ముందుకు వస్తామని చెప్పుకొచ్చారు సుధాకర్ యాదవ్. హైదరాబాద్ మొయినాబాద్‌లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్ పార్టీ వ్యవహారం సంచలనంగా మారింది. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కూడా పార్టీలో డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆయనకు మొదట యూరిన్ శాంపిల్స్‌లో నెగిటివ్ రిపోర్ట్ రాగా.. బ్లడ్ శాంపిల్‌లో పాజిటివ్ తేలిందనారు. అయితే పుట్టా మహేష్ మాత్రం తాను ఎలాంటి తప్పు చేయలేదంటున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సీరియస్ కావడం, షోకాజ్ నోటీసు ఇవ్వడంతో.. ఈ ఎపిసోడ్‌లో ఏం జరిగిందో వివరిస్తూ పుట్టా మహేష్ టీడీపీ అధిష్టానానికి వివరణ ఇచ్చారు.

## విజయవాడలో తక్కువ ధరకే బంగారం పేరిట మోసం నకిలీ పోలీసుల ముఠా అరెస్ట్



**విజయవాడ, మార్చి 23 :** విజయవాడ నగరంలో అమాయకులను లక్ష్యంగా చేసుకుని, తక్కువ ధరకు బంగారం విక్రయిస్తామనే ఆశ చూపి మోసం చేయాలనుకున్న ముఠాను విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసులో ప్రధానంగా మాజీ హోం గార్డ్ పోలీసు వేషంలో వచ్చి దబాయించడం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటారు. తక్కువ ధరకు బంగారం పేరుతో మోసం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తికి, విజయవాడకు చెందిన వర్మ అనే వ్యక్తి తక్కువ ధరకు బంగారం ఇస్తానని ఆశ చూపించాడు. బయట మార్కెట్ ధర కంటే చాలా తక్కువకే ఇస్తానని నమ్మించి, ప్రసాద్‌ను హైదరాబాద్ నుంచి విజయవాడకు రప్పించాడు. పోలీసుల వేషధారణలో నాటకం. ప్రసాద్, వర్మలు బంగారం డీల్ కోసం కలుసుకున్న సమయంలో, పక్కా ప్లాన్ ప్రకారం ఓ ముఠా ఎంట్రీ ఇచ్చింది. ఈ ముఠాలో హరికృష్ణ అనే మాజీ హోంగార్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ యూనిఫాంలో వచ్చాడు. అతడితో పాటు కిరణ్, సురేశ్ అనే వ్యక్తులు కానిస్టేబుల్స్ లాగా వచ్చారు. బెదిరింపులకు యత్నం. అక్రమంగా బంగారం కొంటున్నారనే నెపంతో ప్రసాద్‌ను బెదిరించి, అతని వద్ద ఉన్న నగదును కాజేయాలనేది వీరి ప్లాన్. పోలీసులుగా నమ్మించి భయభ్రాంతులకు గురిచేయాలని వారు భావించారు. టాస్క్‌ఫోర్స్ రంగ ప్రవేశం. ఈ వ్యవహారంలో బాధితుడు ప్రసాద్ ముందే అప్రమత్తమయ్యాడు. వర్మ ప్రవర్తనపై అనుమానం రావడంతో, అతను ముందే విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు ప్రసాద్‌ను ట్రాప్ చేసే సమయంలో, అప్పటికే అక్కడ మాటు వేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేశారు. మాజీ హోంగార్డ్ హరికృష్ణతో పాటు వర్మ, కిరణ్, సురేశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న నకిలీ ఐడెంటిటీ కార్డులు, పోలీసు యూనిఫాంలను స్వాధీనం చేసుకున్నారు. బంగారం ఎప్పుడూ గుర్తింపు పొందిన నగల దుకాణాల్లోనే కొనాలని సూచించారు. తెలియని రహస్యంగా నగదు లావాదేవీలు జరపడం ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు.

# మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్ జాబ్ క్యాలెండర్, ఉద్యోగ సమస్యలపై వినతులు



**విశాఖపట్నం, మార్చి 23 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్' 84వ రోజుకు చేరుకుంది. (సోమవారం) విశాఖపట్నంలో టీడీపీ కార్యాలయం వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను నిశితంగా పరిశీలించి.. త్వరలోనే పరిష్కరిస్తానని లోకేశ్ భరోసా కల్పించారు. ప్రధాన విన్నపాలు ఇవే..ప్రజల సమస్యలను నేరుగా విని, వాటిని పరిష్కరించే లక్ష్యంతో 'ప్రజాదర్బార్' కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఈరోజు పలు కీలక వినతులను వివిధ వర్గాల ప్రజలు మంత్రి లోకేశ్‌కు అందజేశారు. ఆంధ్రా యూనివర్సిటీ ఉద్యోగుల విన్నపం..ఆంధ్రా యూనివర్సిటీ లో మినిమం టైమ్ స్కేల్ మీద పనిచేస్తున్న ఉద్యోగులు మంత్రి లోకేశ్‌ని కలిశారు. తమ పదవీ విరమణ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలని వారు కోరారు. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఉన్న విధంగానే తమకు కూడా ఈ వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ శాఖలో పోస్టుల గురించి..ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై పలువురు అభ్యర్థులు స్పందించారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), (జూనియర్ లైన్‌మెన్) పోస్టులను కూడా ఈ క్యాలెండర్‌లో చేర్చి, వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రిని కోరారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ పోర్టర్ల అభ్యర్థన..విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో పనిచేస్తున్న పోర్టర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తమ సేవలను ఉపయోగించుకోవాలని, తమకు ఉపాధి కల్పించాలని మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయా సమస్యలను అధికారులు పరిశీలించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. యువతకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

## ఏపీ, తెలంగాణ కోర్టులకు బాంబు బెదిరింపులు




**మచిలీపట్నం, ములుగు,, మార్చి 23 :**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రెండు కీలకమైన కోర్టులకు సోమవారం) బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. మచిలీపట్నం , తెలంగాణలోని ములుగు జిల్లా కోర్టులను లక్ష్యంగా చేసుకుని అజ్ఞాత వ్యక్తులు పంపిన ఈమెయిల్స్ న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులను భయాందోళనకు గురిచేశాయి. మచిలీపట్నం, ములుగులో హై అలర్ట్ఒకే తరహాలో ఈమెయిల్స్ రావడం వెనుక ఏదైనా కుట్ర ఉందా అనే కోణంలో తెలంగాణ, ఏపీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు రావడం సంచలనం సృష్టించింది. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తికి అజ్ఞాత వ్యక్తి నుంచి బాంబు ఉందనే మెయిల్ రావడంతో ఒక్కసారిగా అంతా అప్రమత్తమయ్యారు. ప్రాణహాని ఉంటుందనే భయంతో న్యాయమూర్తులందరూ తమ గదులను వదిలి బయటకు వచ్చారు. వీరంతా కోర్టు ఆవరణలోని ఆరుబయట కుర్చీల్లో కూర్చుని పరిస్థితిని గమనించారు. క్లూస్ టీమ్ ం అందిన వెంటనే పోలీసులు, క్లూస్ టీమ్ కోర్టు ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ప్రస్తుతం క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లా కోర్టుకు సైతం బెదిరింపుతెలంగాణలోని ములుగు జిల్లా కోర్టుకు కూడా అదే తరహాలో బాంబు బెదిరింపులు వచ్చాయి. కోర్టులో బాంబు పెట్టినట్లు ఈమెయిల్ రావడంతో సిబ్బంది, లాయర్లు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. దీంతో కోర్టు కార్యకలాపాలు నిలిచిపోయాయి. బాంబ్ స్క్వాడ్ రంగ ప్రవేశం. ములుగు పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో కోర్టు హాల్స్, రికార్డు రూమ్‌లను అణువణువు తనిఖీ చేస్తున్నారు.

# నేను, పేర్ని నాని చెప్పినా జగన్ వినలేదు.. అందుకే 2019లో గెలిచాం,



**అమరావతి, మార్చి 23:**
2024 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విలువ ఏంటో తెలిసిందన్నారు మాజీ మంత్రి కొడాలి నాని . జగన్‌ను అనవసరంగా వదులుకున్నామని రాష్ట్ర ప్రజలు బాధపడుతు న్నారని. ఆయన ఉంటేనే తమకు మంచి జరుగుతుందని పేద వర్గాలు భావిస్తున్నాయని చెప్పుకొచ్చారు. 2029 ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకునే సత్తా కూటమికి లేదని.. వైఎస్ జగన్‌ను ఎదుర్కోవడానికి చెల్లెళ్లను రోడ్డుపైకి తీసుకొచ్చి అనవసరమైన నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రి చనిపోతే ఆస్తిలో వాటాలు ఇచ్చేవారిని ఇప్పటి వరకు చూశామని.. కానీ తన సొంత ఆస్తిలో కూడా వాటాలు ఇచ్చిన వ్యక్తి వైఎస్ జగన్ అంటూ ప్రశంసించారు. జగన్ తన చెల్లెళ్ల గురించి ఎక్కడా తప్పుగా మాట్లాడలేదని.. కానీ వారు మాత్రం జగన్ గురించి చాలా దారుణంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో దేవుడు కూటమి ప్రభుత్వానికి మొట్టికాయలు వేశాడని.. కూటమి నేతల పరువు పోయిందన్నారు నాని. కానీ ఆ దేవుడి దయ, ప్రజల సహకారంతో వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని.. కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఇచ్చి ప్రతీ హామీని నెరవేర్చారని.. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎన్నికల హామీలు కాకపోయినా, మేనిఫెస్టోలో లేకపోయినా అమలు చేశారన్నారు. విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేస్తామంటూ.. 2014 ఎన్నికల్లో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాయ మాటలు చెప్పారన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు రైతులు, డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని.. తాను, పేర్ని నాని మనం కూడా రుణాలు మాఫీ చేద్దామని జగన్‌ను కోరామన్నారు కొడాలి నాని. కానీ తమ మాట వినలేదని.. చంద్రబాబు చెప్పే హామీలు నెరవేర్చాలంటే ఏకంగా రూ. 1.25వేల కోట్లు కావాలని వైఎస్ జగన్ తమతో చెప్పారని.. ఆ హామీలు అమలు చేయడం కుదరదని అప్పుడే తేల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.లక్షా 25వేల కోట్లతో రుణాలు మాఫీ చేసేంత ఆదాయం ఎక్కడ ఉందని ఆ రోజే జగన్ తమను ప్రశ్నించార న్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇస్తే, మోదీ తాను చూసుకుంటానని చెప్పారు, పవన్ కళ్యాణ్ తాను ప్రశ్నిస్తాను అన్నారు.. జనాలు కూడా నమ్మి ఓటు వేశారన్నారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, డ్వాక్రా మహిళల్ని మోసం చేశారని విమర్శించారు. చంద్రబాబు మాత్రం ఐదేళ్లు అధికారాన్ని అనుభవించారని.. 2019 ఎన్నికల్లో ఆయన చేసిన మోసాన్ని తెలుసుకుని వైఎస్ జగన్‌కు ఓటేశారన్నారు మంత్రి నాని.
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన వ్యక్తి వైఎస్ జగన్ అంటూ ప్రశంసించారు కొడాలి నాని. కరోనా వంటి కష్టకాలంలో కూడా వైఎస్ జగన్ పేద ప్రజలకు అండగా నిలబడ్డారన్నారు. 2024లో జగన్‌ను ఓడించడానికి దొంగలంతా కలిశారని.. జగన్ కంటే ఎక్కువ హామీలు అంటూసూపర్ సిక్స్ పేరు చెప్పి కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. జగన్ చేసిన కార్యక్రమాల వల్ల జనాలు 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఓడించారని ప్రచారం చేస్తున్నారని.. కానీ చంద్రబాబు ఇచ్చిన దొంగ హామీల వల్ల జగన్ ఓడిపోయారన్నారు. జగన్ చేసిన మంచి పనుల వల్ల వైఎస్సార్‌సీపీలో ఉన్న ప్రతీ కార్యకర్త కాలర్ ఎగరేసుకుని ఇప్పటికీ తిరుగుతున్నారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అడ్డగోలు అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. అయితే 2024 ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నారని కూటమి పార్టీల నేతలే చంద్రబాబును విమర్శించే పరిస్థితులు వచ్చాయన్నారు కొడాలి నాని.

## శివాలయంలో నగదు మాయం.. 15 రోజుల్లో



**కంకిపాడు, మార్చి 23:**
విజయవాడ సమీపంలోని పెనమలూరు మండలం యనమలకుదురు శివాలయంలో నగదు చోరీతోపాటు అవకతవకలపై విచారణ చేస్తున్నామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత తెలిపారు. దీనిపై విచారణ పూర్తిచేసి 15 రోజుల్లో కమిషనర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. గత ఐదేళ్లకు సంబంధించిన రికార్డులను సైతం పరిశీలిస్తామని చెప్పారు. ఆలయ ఈఓ భవానీ, అర్చకులు కలిసి రూ. 10 లక్షలకుపైగా నగదు మాయం చేసినట్లు వస్తోన్న ఆరోపణలపై అధికారులు ఇప్పటికే విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంలో ఆలయ ప్రధాన పూజారి సాగర్, ఉద్యోగులు పూర్ణ రోశయ్యలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆలయ ఈఓ భవాని ప్రస్తుతం పరారీలో ఉన్నారని తెలుస్తోంది. దేవాలయంలోని అంతరాలయం హుండీ తాళానికి మరో తాళంచెవి తయారు చేయించుకుని.. దాని సాయంతో ఈ నగదు చోరీకి పాల్పడినట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ చోరీకి సంబంధిత సొమ్ము పంపకాల్లో తేడా రావడంతో ఈ వ్యవహారం బహిర్గతమైంది. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. విచారణ చేపట్టాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ.. ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ.. ఆలయ ఉద్యోగులు, అర్చకులను విచారించనుంది. ఆలయంలోని రికార్డులనూ పరిశీలించనుంది.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111